## నిధుల రికవరీకి ఆదేశాలు

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, మే 30 : జిల్లాలోని కేజీబీవీలో గతంలో పని చేసిన బోధనేతర సిబ్బంది వేతనాల విషయంలో జరిగిన దుర్వినియోగం ఘటనలో రూ.15,8,690 రికవరీకి స్కూల్ ఎడ్యుకేషన్ప్రాజెక్టు డైరెక్టర్ నుంచి స్థానిక డీఈవో కార్యాలయానికి ఆదేశాలు వచ్చినట్లు ఇన్ఫర్మేషన్ యాక్ట్ కార్యకర్త అష్రఫ్ గురువారం ప్రకటనలో తెలిపారు. 2019లో కేజీబీవీలో ఔట్సోర్సింగ్ ద్వారా నియామకమైన 23 మంది నాన్టీచింగ్ స్టాఫ్కు సంబంధించిన వేతనాల దుర్వినియోగంపై పోరాటం చేశానని తెలిపారు. ఈ నిధుల రికవరీ కోసం గత మార్చి 22న స్కూల్ డైరెక్టర్ నుంచి ఆసిఫాబాద్ డీఈవోకు ఆదేశాలు వచ్చాయని, 2019లో పనిచేసిన అప్పటి డీఈవోతో పాటు సీనియర్ అసిస్టెంట్ తుషార్ సర్కార్, సెక్షన్ ఇన్చార్జిలు జగన్మోహన్రావు, శంకర్ రావు, సికిందర్ను బాధ్యులను చేస్తూ ఆదేశాలు వచ్చాయని పేర్కొన్నారు. ఈ విషయాన్ని కూడా డీఈవో కార్యాలయ అధికారులు బయటకు రాకుండా ఉంచారని, ఇన్ఫర్మేషన్ యాక్ట్ ద్వారా విషయాన్ని వెలుగులోకి తీసుకువచ్చినట్లు అష్రఫ్ పేర్కొన్నారు.

## వేడుకలకు ఏర్పాట్లు చేయాలి

మాట్లాడుతున్న ఎంపీవో బాపురావు

వేమనపల్లి, మే 30 : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవానికి ఏర్పాట్లు చేపట్టాలని ఎంపీవో శ్రీపతి బాపురావు సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అవతరణ దినోత్సవానికి ఏర్పాట్లు చేయాలన్నారు. పీడీఐ డాటా సరి చేసుకుని పోర్టల్లో నమోదు చేయాలని, ట్రేడ్ లైసెన్స్ల రెన్యువల్ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఎంఎఎస్ డాటా త్వరగా పూర్తి చేయాలని, పల్లె ప్రకృతి వనాలు, సెగ్రిగేషన్ షెడ్, వైకుంఠధామాలను వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, టైపిస్ట్ లచ్చయ్య, పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## సివిల్ రైట్స్ డే

అవగాహన కల్పిస్తున్న మోహన్

మందమర్రి రూరల్, మే 30 : మండలంలోని పొన్నారం గ్రామ పంచాయతీలో తహసీల్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ మోహన్ ఆధ్వర్యంలో గురువారం సివిల్ రైట్స్ డే నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ చట్టాలు, అంటరానితనం నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ తిరుపతి, ఫీల్డ్ అసిస్టెంట్ జిల్లా అధ్యక్షుడు ఈదలింగయ్య పంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## సంతలో అంబలి పంపిణీ

పంపిణీ చేస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

లక్షెట్టిపేట, మే 30: లక్షెట్టిపేట మున్సిపాలిటీలోని ఊత్కూర్ వారసంతలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ప్రజలకు అంబలి పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు చింతల శ్రీనివాస్, సభ్యులు చింతల శ్రీనివాస్, పల్లెర్ల మనోహర్, బాలాజీ శ్రీనివాస్, ప్రభాకర్, పూర్ణచందర్, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

**రెబ్బెన మండలంలో..**

రెబ్బెన : అంబలితో ఉపాధి కూలీలు

రెబ్బెన, మే 30: రెబ్బెన మండలం ఇందిరానగర్ గ్రామంలో బస్టాండ్, కనకదుర్గాదేవి స్వయంభూ మహంకాళి ఆలయం వద్ద అంబలి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, దాతలు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

- కుమ్రం భీం ఆసిఫాబాద్ డీఏవో శ్రీనివాసరావు
- ఫర్టిలైజర్ డీలర్లకు హెచ్చరిక
- అన్ని మండలాల్లో ముమ్మరంగా తనిఖీలు

కాగజ్నగర్ పట్టణంలోని ఫర్టిలైజర్ షాపులో తనిఖీ చేస్తున్న డీఏవో శ్రీనివాసరావు

బెజ్జూర్ : కుంటలమానేపల్లిలో..

కాగజ్నగర్, మే 30 : ఫర్టిలైజర్ షాపుల్లో నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీలర్లను జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు హెచ్చరించారు. గురువారం ఆయన కాగజ్నగర్ పట్టణంలోని ఫర్టిలైజర్ షాపులు, గోదాంలలో తనిఖీలు నిర్వహించి డీలర్లకు పలు సూచనలు అందించారు. నకిలీ విత్తనాలు విక్రయించినా, అధిక ధరలకు విక్రయించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లూజు విత్తనాలు అమ్మకూడదని సూచించారు. ఈ తనిఖీల్లో ఏవో రామయ్య, రైతులు, డీలర్లు ఉన్నారు.

**విత్తనాల కొనుగులు పై అవగాహన**

వాంకిడి, మే 30 : మండల కేంద్రంతో పాటు శివ కేశవ్ నగర్, అర్జుగూడ, నార్లపూర్, జైత్పూర్ గ్రామాల్లో గురువారం మండల వ్యవసాయ విస్తరణ అధికారుల ఆధ్వర్యంలో రైతులకు విత్తనాల కొనుగోలుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు రాజేశ్వర్, మానస, తాండవ కృష్ణ, రైతులు ఉన్నారు.

**బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలి**

బెజ్జూర్, మే 30 : విత్తనాలు, ఎరువులు కొన్న వెంటనే రైతులకు రసీదులు ఇవ్వాలని ఫర్టిలైజర్ దుకాణాల యజమానులకు ఏఈవో రవితేజ సూచించారు. గురువారం ఆయన మండలంలోని ఆయా ఫర్టిలైజర్ షాపుల్లో తనిఖీలు చేశారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎమ్మార్పీ ప్రకారమే విక్రయించాలని సూచించారు.

**కౌటాల మండలంలో..**

కౌటాల, మే 30 : పత్తి విత్తనాలు కొనే సమయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని మండల ఏవో పాలకుర్తి రాజేశ్ అన్నారు. గురువారం మండలంలోని కనికి గ్రామంలో రైతులకు అవగాహన కల్పించారు. మండలంలో రైతులకు అందుబాటులో 20వేల పత్తి విత్తనాల ప్యాకెట్లు ఉన్నాయని తెలిపారు. జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఆయన వెంట ఏఈవో దుర్గా భవాని, రైతులున్నారు.

వాంకిడి : రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

కౌటాల : కనికి గ్రామంలో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో రాజేశ్

## కంపోస్టు ఎరువుల తయారీపై శ్రద్ధ చూపాలి

- డీఎల్పీవో సురేశ్బాబు

కంపోస్ట్ఎరువును పరిశీలిస్తున్న డీఎల్పీవో సురేష్బాబు

దహెగాం, మే30 : సెగ్రిగేషన్ షెడ్లలో వర్మి కంపోస్టు ఎరువుల తయారీ చేయాలని పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందిని డీఎల్పీవో సురేశ్ బాబు ఆదేశించారు. గురువారం మండలంలోని కోత్మీర్, బీబ్రా, దహెగాం, పంచాయతీల్లోని పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలు, శ్మశానవాటికలు, వరి సెగ్రిగేషన్ షెడ్లు, క్రీడా మైదానాలను పరిశీలించారు. పల్లె ప్రకృతి వనాలు, నర్సరీల్లో మొక్కలకు నీళ్లు పట్టాలని సూచించారు. కంపోస్టు ఎరువును ప్రకృతి వనాల్లోని మొక్కలకు ఉపయోగించాలని, మిగిలిన ఎరువును రైతులకు విక్రయించి ఆదాయం తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ప్రణీత్బాబు, వంశీకృష్ణ, తదితరులున్నారు.

## విత్తనాల కొరత లేకుండా చూడాలి

వాంకిడి, మే 30: రైతులకు సరిపడా విత్తనాలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం, సంబంధిత అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని తెలంగాణ మండల రైతు సమితి కో-ఆర్డినేటర్(పీఏఎంసీ చైర్మన్)జబోనే పెంటు కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ జూన్లో వ్యవసాయ పనులు ఊపందుకోనున్నాయన్నారు. ఇప్పటికే రైతులు విత్తనాల కోసం ప్రైవేట్ షాపులను ఆశ్రయిస్తూ ఎక్కువ ధరలకు కొనుగోలు చేస్తూ మోసపోతున్నారన్నారు. రైతులు నకిలీ విత్తనాల బారిన పడకుండా చూడాలన్నారు. విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా చూడాలని కోరారు.

# పచ్చిరొట్ట వాడకంతో అధిక దిగుబడులు

- మంచిర్యాల డీఏవో సురేఖ

మందమర్రిలో జీలుగ విత్తనాలను పంపిణీ చేస్తున్న డీఏవో సురేఖ

మందమర్రి, మే 30: పచ్చిరొట్ట వాడకంతో అధిక దిగుబడులు సాధ్యమవుతాయని, సబ్సిడీపై జీలుగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎల్తూరి సురేఖ అన్నారు. మందమర్రి పట్టణంలోని పాతబస్టాండ్ ఏరియాలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో గురువారం ఆమె మండల రైతులకు జీలుగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ మాట్లాడుతూ పచ్చిరొట్ట వాడకం ద్వారా భూసారం పెరగడమే కాకుండా నేలలో ఉపయోగపడే సూక్ష్మజీవులు వృద్ధి చెందుతాయన్నారు. నేలలో చౌడును నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మందమర్రి, బొక్కలగుట్ట క్లస్టర్ల వ్యవసాయ విస్తరణ అధికారులు తిరుపతి, సుధారాణి, రైతు సేవా కేంద్రం యజమాని సంగ వెంకటేశ్, రైతులు పాల్గొన్నారు.

కాసిపేట : విత్తనాలు అందిస్తున్న ఏవో దేవులపల్లి వందన

**సబ్సిడీపై జీలుగ విత్తనాల పంపిణీ**

కాసిపేట, మే 30 : సబ్సిడీపై జీలుగ విత్తనాలను పంపిణీ చేసినట్లు కాసిపేట ఏవో దేవులపల్లి వందన తెలిపారు. గురువారం కాసిపేట మండల కేంద్రాల్లోని ధర్మారావు పేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రైతులకు జీలుగ విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో రమ్య, పీఏసీఎస్ సీఈవో రాజశేఖర్, రైతులు పాల్గొన్నారు.

## ఓపెన్జిమ్లకు మరమ్మతులు చేపట్టండి

కమిషనర్కు వినతిపత్రం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మంచిర్యాలటౌన్, మే 30: మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఓపెన్ జిమ్లకు మరమ్మత్తులు చేపట్టి ఉపయోగంలోకి తీసుకురావాలని కోరుతూ బీఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అంకం నరేశ్ ఆధ్వర్యంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు గురువారం మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్కు వినతిపత్రం అందించారు. పట్టణ ప్రజల వ్యాయామం కోసం కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పట్టణ ప్రగతి నిధులు వెచ్చించి ఏర్పాటు చేసిన ఎనిమిది జిమ్లు అధికారుల నిర్లక్ష్యం కారణంగా అధ్వాన్నంగా మారాయని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సుంకరి రమేశ్, తాజుద్దీన్, శ్రీరాముల మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న కౌన్సిలర్ సువర్ణ

లక్షెట్టిపేట,మే30: పట్టణంలోని 14వ వార్డు టీచర్స్ కాలనీలో డీఎంఎఫ్టీ నిధులతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను వార్డు కౌన్సిలర్ చింత సువర్ణ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ పనులు నాణ్యతతో చేపట్టాలని నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్ను సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కల్లెడ రాజశేఖర్, నాయకులు చింత అశోక్, రావుల రాజమౌళి, ఉత్తూరి రవీందర్, బిరుదుల ధర్మయ్యతో పాటు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## మెడికల్ కిట్లు పంపిణీ

చెన్నూర్, మే 30: చెన్నూర్ ఐసీడీఎస్ పరిదిలోని అంగన్వాడీ కేంద్రాలకు మెడికల్ కిట్లను పంపిణీ చేశారు. చెన్నూర్ ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో మనోరమ అంగన్వాడీ కార్యకర్తలకు పంపిణీ చేశారు.

## వృథాగా 'భగీరథ' నీళ్లు..

రేపల్లెవాడ జిన్నింగ్ మిల్ సమీపంలో వృథాగా పోతున్న మిషన్ భగీరథ నీరు

తాండూర్, మే 30 : మండలంలోని రేపల్లెవాడ జిన్నింగ్ మిల్ సమీపంలో రోడ్డు పక్కన ఉన్న మిషన్ భగీరథ మెయిన్ పైపులైన్ పగిలి నీరంతా వృథాగా పోతున్నది. ఆ నీరంతా ఒక చోట చేరి సమీపంలో మడుగులా మారింది. ఇప్పటికైనా మిషన్ భగీరథ అధికారులు స్పందించి పైపులైన్కు మరమ్మతు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## 'మా భూమి మాకు ఇప్పించండి'

శ్రీరాంపూర్, మే 30 : తమ వారసత్వ భూమిని కొందరు ఆక్రమించి, తెలియకుండా విక్రయించారని, తమ భూమిని ఇప్పించాలని బాధిత కుటుంబ సభ్యులు దేవి, అతని తల్లి లత రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి చేశారు. గురువారం శ్రీరాంపూర్ ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మంచిర్యాలలోని గర్మిళ్ల శివారు 483 సర్వే నంబర్లో తమ భుమిని ఇద్దరు బాబాయ్లు తమకు సమాచారం ఇవ్వకుండా విక్రయించారని ఆరోపించారు. తమకు రావాల్సిన భూమి ఇవ్వాలని అడిగితే బెదిరింపులకు పాల్పడుతూ దౌర్జన్యం చేస్తున్నారని తెలిపారు. వెంటనే సర్వే చేయించి ఇప్పించాలని అధికారులను కోరారు.

## రైల్వే అండర్ బ్రిడ్జి రోడ్ల మరమ్మతు పనులు ప్రారంభం

అండర్ బ్రిడ్జి రోడ్ల మరమ్మతు పనులు పరిశీలిస్తున్న నాయకులు

తాండూర్, మే 30 : తాండూర్లోని పెట్రోల్ బంక్ ప్రాంతంలోని రైల్వే అండర్ బ్రిడ్జి రోడ్ల మరమ్మతు పనులు ప్రారంభమయ్యాయి. రైల్వే అండర్ బ్రిడ్జి (ఎల్సీ నంబర్-67) రోడ్లపై ఏర్పడ్డ గుంతల్లో నీరు నిల్వడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఇటీవల ఎంపీటీసీ సిరంగి శంకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎండీ ఈసా రైల్వే అధికారులకు వినతిపత్రం సమర్పించారు. దీంతో స్పందించిన అధికారులు మరమ్మతులు చేపట్టారు. మరమ్మతు పనులను గురువారం నాయకులు పరిశీలించారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పరిశీలన

పనులను పరిశీలిస్తున్న హెచ్ఎం విజయ

దండేపల్లి, మే 30 : దండేపల్లి మండలంలోని వెల్గనూర్ కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేపడుతున్న పాఠశాల పనులను గురువారం కాంప్లెక్స్ హెచ్ఎం విజయలక్ష్మి పరిశీలించారు. తాగునీరు, మరుగుదొడ్ల మరమ్మతులు, విద్యుత్ పనులను పరిశీలించారు. పనులు త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. యూనిఫాంలను కుట్టే సెంటర్ను పరిశీలించారు. పాఠశాలలు ప్రారంభంలోపు దుస్తులు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ రమేశ్ ఉన్నారు.

## చెట్టు నరికివేతను అడ్డుకున్న సామాజిక కార్యకర్తలు

పాత రతన్లాల్ హోటల్ ఏరియాలో చెట్టును నరికిన కూలీలు

మంచిర్యాలటౌన్, మే 30: మంచిర్యాల పట్టణంలోని పాత రతన్లాల్ హోటల్ ఏరియాలో ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న పెద్ద వృక్షాన్ని నరికివేస్తున్న విషయాన్ని తెలుసుకున్న సామాజిక కార్యకర్తలు రహీం, నటేశ్వర్ అక్కడికి వెళ్లి అడ్డుకున్నారు. ఈ ప్రదేశంలో ఒక సూపర్ మార్కెట్ను ఏర్పాటుచేస్తున్నారు. ఇందుకోసం విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ అమర్చే విషయంలో చెట్టు అడ్డుగా ఉండడంతో సదరు యజమాని దానిని తొలగించేందుకు మున్సిపాలిటీలో దరఖాస్తు చేసుకున్నాడు. అనుమతులు రాక ముందే చెట్టును నరికి వేస్తుండగా ఎన్నో ఏళ్ల క్రితం నుంచి రోడ్డు పక్కన ఉన్న చెట్టును నరికి వేస్తున్న విషయం తెలుసుకున్న సామాజిక కార్యకర్తలు దాన్ని అడ్డుకున్నారు. కాగా అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయిందని బాధపడ్డారు.

# ఏకరూప దుస్తులను సకాలంలో అందించాలి

- మంచిర్యాల డీఆర్డీవో కిషన్

మందమర్రిలో దుస్తులను పరిశీలిస్తున్న డీఆర్డీవో కిషన్

మందమర్రి, మే 30: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే పేద విద్యార్థులకు ఉచితంగా అందించే ఏకరూప దుస్తులను తరగతులు ప్రారంభంలోగా సిద్ధం చేయాలని కుట్టు కేంద్రం నిర్వాహకులకు మంచిర్యాల డీఆర్డీవో కిషన్ సూచించారు. గురువారం మందమర్రి పట్టణంలోని కుట్టు కేంద్రంలో ఏకరూప దుస్తులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జూన్ మొదటి వారంలో మండల విద్యాధికారి ఆధ్వర్యంలో మండల పరిధిలోని అన్ని పాఠశాలలకు ఏకరూప దుస్తులను పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వర్, ఎంపీవో బీరయ్య, ఏపీఎం లలిత కుమారి, సీసీ చారి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీకి చేరిన స్కూల్ యూనిఫాంలు

ఎమ్మార్పీలో యూనిఫాంలు అందజేస్తున్న మహిళా సంఘాల సభ్యులు

లక్షెట్టిపేట, మే 30 : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందజేసే స్కూల్ యూనిఫాం గురువారం మండల విద్యా వనరుల కేంద్రానికి చేరుకున్నాయి. ఐకేపీ ఆధ్వర్యంలో గ్రామాల్లో కుట్టు శిక్షణ కేంద్రాల్లోని మహిళా సంఘాలకు యూనిఫాంలు కుట్టే పనిని అప్పగించారు. ఈ మేరకు వాటిని కుట్టి మండల విద్యాధికారి రవీందర్, మండల పంచాయతీ అధికారి ప్రసాద్కు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఎంపీఎం లక్ష్మితో పాటు ఎమ్మార్పీ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బాల సాహిత్య సమ్మేళనంలో గోపగానికి సత్కారం

సత్కారం అందుకుంటున్న గోపగాని

దండేపల్లి, మే 30 : తెలంగాణ సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన కోడూరు శాంతమ్మ స్మారక రాష్ట్రస్థాయి బాల సాహిత్య సమ్మేళనంలో దండేపల్లిలోని జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన కవి, రచయిత, తెలుగు భాషోపాధ్యాయుడు, ప్రముఖ సాహితీవేత్త గోపగాని రవీందర్ను ఘనంగా సత్కరించారు. హైదరాబాద్లోని డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో జరిగిన 'బడిలో తెలుగు భాష' అనే అంశంపై ఆయన ప్రసంగించారు. సుమారు 100 మంది తెలుగు ప్రాచీన, ఆధునిక కవుల రచయితల రచనలను పరిచయం చేస్తూ తెలుగు భాషపై విద్యార్థులకు ఆసక్తిని కలిగించే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రవీందర్ను తెలంగాణ సారస్వత పరిషత్ అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జే చెన్నయ్య మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. పలువురు కవులు, రచయితలు, ఉపాధ్యాయులు ఆయనను అభినందించారు.

## కార్మిక హక్కుల సాధనలో ముందంజ

తాండూర్లో వేడుకల్లో సీఐటీయూ నాయకులు

తాండూర్, మే 30 : కార్మికుల హక్కుల సాధనలో సీఐటీయూ యూనియన్ ఎప్పుడూ ముందుండి పోరాడుతుందని, సీఐటీయూ యూనియన్కు ఎంతో పోరాటాల చరిత్ర ఉందని జిల్లా సహాయ కార్యదర్శి దాగాం రాజారాం అన్నారు. సీఐటీయూ 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం తాండూర్ ఐబీలో నాయకురాలు కే సత్యవతి సీఐటీయూ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాగాం రాజారాం, కే లీలారాణి, ఉమారాణి, సత్యమ్మ, దుర్గం నాన య్య, వేల్పుల శంకర్, బొల్లం రాజేశం, మొగిలి, తదితరులు పాల్గొన్నారు.

### మతోన్మాదం, కార్మిక చట్టాల కుదింపుపై పోరాడుతాం

సీసీసీ నస్పూర్, మే 30: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న మతోన్మాదం, కార్మిక చట్టాల కుదింపు, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తామని సీఐటీయూ నాయకులు పేర్కొన్నారు. గురువారం సాయంత్రం సీసీసీ నస్పూర్లో సీఐటీయు 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాయకులు యూనియన్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రకాశ్, నాయకులు ఇంగురాంచందర్, మొగిలి, రౌతు శంకర్, సురేందర్, శేఖర్, చంద్రయ్య, నాగయ్య, పోశం, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ర్యాంకర్కు సన్మానం

కుందనను సన్మానిస్తున్న గ్రామస్తులు

కాసిపేట, మే 30 : మండలంలోని సోమగూడెం గ్రామానికి చెందిన కాని స్టేబుల్ గుజ్జుల రాజేందర్ రజిత దంపతుల కూతురు గుజ్జుల సిరి కుందన ఇంటర్ బైపీసీలో అత్యధిక మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో మూడో స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా ఆమెను సోమగూడెం పాత బస్తీ బలగం గ్రూప్ తరపున బుధవారం శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బలగం గ్రూప్ సభ్యులు ఎంపీటీసీ కొండబత్తుల రామచందర్, కూకట్ల దేవేందర్, ఉప్పులేటి శ్రీనివాస్, చొప్పదండి తిరుపతి, రమేశ్, శ్రీనివాస్, రాయమల్లు, వెంకటేశ్ తదితరులున్నారు.

## రైతులను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

కోటపల్లి, మే 30 : కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం విక్రయించేందుకు రైతులు ఇబ్బందులు పడుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని పెద్దపల్లి బీజేపీ ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ ఆరోపించారు. కోటపల్లి మండలంలోని పిన్నారం వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతుల సమస్యలు తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, మిల్లర్లు 5 నుంచి 10 కిలోల వరకు ధాన్యం కోత విధిస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. క్వింటాల్కు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిన తర్వాత మాట మార్చిందన్నారు. ఆయన వెంట ఎంపీపీ మంత్రి సురేఖ, బీజేపీ పెద్దపల్లి కన్వీనర్ నగుగారి వెంకటేశ్వర్ గౌడ్, నాయకులు ఎస్కూరి రాయమల్లు, దుర్గం ఎల్లయ్య, మంత్రి రామయ్య, దుర్గం నర్సింహులు, సిర్స మాజీ సర్పంచ్ పెద్దింటి పున్నంచంద్ తదితరులు పాల్గొన్నారు.

## పతకాలు సాధించిన విద్యార్థులకు ప్రశంస

క్రీడాకారులను అభినందిస్తున్న శ్యామ్ సుందర్ రావు

హాజీపూర్, మే 30 : అంతర్జాతీయ సిలంబం పోటీల్లో క్రీడాకారులు పతకాలను సాధించడం జిల్లాకు గర్వకారణమని తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు గొనే శ్యామ్ సుందర్రావు అన్నారు. గురువారం మండలంలోని వేంపల్లి గ్రామ శివారులోని పద్మావతి గార్డెన్లో ఏర్పాటు చేసిన అభినందన సభలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 25 నుంచి 28 వరకు జరిగిన పోటీల్లో పాల్గొని సిలంబం ఓపెన్ చాంపియన్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు పులిశెట్టి శృతి బంగారు, వెండి పతకాలను సాధించిందన్నారు. అదే విధంగా దొంతుల వర్ష బంగారు, వెండి, సంతోష్ వెండి పతకాలు సాధించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులతో పాటు రాష్ట్ర హ్యాండ్ కనపర్తి రమేశ్ తదితరులున్నారు.

## 4.50 క్వింటాళ్ల నకిలీ విత్తనాలు పట్టివేత

నకిలీ విత్తనాలు, నిందితుడితో పోలీసులు

చింతలమానేపల్లి , మే 30 : చింతలమానేపల్లి మండలం గూడెం గ్రామానికి చెందిన పర్వతాల ప్రవీణ్ జిల్లా కేంద్రంలో గురువారం బూరుగూడ బస్టాండ్ వద్ద అనుమానాస్పదంగా కనిపించడంతో పోలీసులు తనిఖీ చేయగా 50 కిలోల నకిలీ పత్తి విత్తనాలు లభించాయి. ప్రవీణ్ను విచారించి, అతని ఇంటిని తనిఖీ చేయగా 4.50 క్వింటాళ్ల నకిలీ విత్తనాల సంచులు లభించాయి. వీటి విలువ రూ.12.50 లక్షలు ఉంటుందని తెలిపారు. నకిలీ పత్తి విత్తనాలు సీజ్ చేసి పర్వతాల ప్రవీణ్పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పత్తి విత్తనాలను లక్షెట్టిపేట మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన సొల్లు పెదయ్య ఆలియాస్ సురేశ్ వద్ద కొన్నట్లు తెలిపాడు.